# ఆర్థిక అంశాల అవగాహన కై సందేశాలు

## ఆర్థిక సంఘటనము మరియు అభివృద్ధి విభాగము,
## కేంద్రీయ కార్యాలయము



**పూచీ నిరాకరణ:**
ఈ పుస్తకం పాఠ్యాంశంగా వినియోగించడానికి, పాఠకుల ఆర్థిక అక్షరాస్యత మెరుగు పరచాడానికి సదుద్దేశంతో ప్రచురించబడింది. ప్రత్యేక ఆర్థిక ఉత్పత్తులు/సేవలపై పాఠకుల నిర్ణయాలని ప్రభావితం చేయడానికి ఉద్దేశించబడలేదు.

**కాపీరైట్**
మూలాన్ని తెలియచేస్తూ పునఃప్రచురించవచ్చు.

**రెండవ ముద్రణ – సవంబర్ 2016**

**ముద్రణ**: భారతీయ రిజర్వ్ బ్యాంక్

భారతీయ రిజర్వ్ బ్యాంక్
భారతదేశ కేంద్ర బ్యాంక్

**ఆర్థిక సంఘటసము & అభివృద్ధి విభాగము**
10 వ ఆంతస్తు, షహీద్ భగత్ సింగ్ మార్గ్
ఫోర్ట్, ముంబై – 400 001

# విషయ సూచిక


1. ఖాతా తెరిచే సమయంలో బ్యాంకుకు సమర్పించవలసిన పత్రాలు (KYC)

2. బజటింగ్ & పొదుపు యొక్క ప్రాధాన్యత మరియు రుణం – బాధ్యత

3. మీ డిపాజిట్లు, డిపాజిట్ ఖాతాల గురించి మరింత తెలుసుకోండి.

4. రుణాలు సకాలంలో చెల్లించడంద్వారా మంచి క్రెడిట్ స్కోర్ (credit score) పొందండి.

5. డిమాండ్ డ్రాఫ్టులకు, చెక్కులకు స్వస్తి చెప్పి నగదుపొందడానికి, బదిలీచెయ్యడానికి ఎలక్ట్రానిక్ విధానం వినియోగించండి

6. బ్యాంకింగ్ మీ ఇంటిముందు లేక దగ్గరలో

7. బ్యాంకుకు, బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదులు చేయడం ఎలాగో తెలుసుకోండి

8. ఊరికే ఏదీ లభించదు – మోసపోకండి

9. కష్ట నష్టాలు లేకుండా ATM ఉపయోగించడానికి ఈక్రింది విషయాలు గుర్తుంచుకోండి

10. మీ కష్టార్జితాన్ని, నమోదు చేయబడ్డ సంస్థలలోనే పెట్టుబడి చేయండి

11. అక్కర్లేనివి అంటగట్టడం - బ్యాంక్‌లో డిపాజిట్ చెయ్యడానికి వెళ్ళి మీకు అంతుపట్టని బీమా పాలసీతో తిరిగి రావడం




## సందేశం 1

### ఖాతా తెరిచే సమయంలో బ్యాంక్ కు సమర్పించవలసిన పత్రాలు (KYC)




- బ్యాంక్ ఖాతా తెరవడానికి ఒక వ్యక్తిగత గుర్తింపుకై రుజువు, చిరునామా రుజువు మరియు ఇటీవల తీయించుకున్న ఫోటో చాలు.

- మీ ఆధార్కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్ గుర్తింపు పత్రం, పాస్పోర్ట్ లేదా ఎన్ఆర్ఈ జి ఎ కార్డ్ (NREGA Card) చిరునామా/వ్యక్తిగత గుర్తింపుకై పనికివస్తాయి. పాన్కార్డ్ (PAN Card) మాత్రం కేవలం వ్యక్తిగత గుర్తింపుకై పనికివస్తుంది.


- మీ ప్రస్తుత చిరునామా, బ్యాంక్ కు సమర్పించిన చిరునామా వేరయితే, ప్రస్తుత చిరునామా గురించి ఒక సామాన్య ధృవపత్రం ఇస్తే సరిపోతుంది.

- వ్యక్తిగత గుర్తింపు, చిరునామా రుజువు లేకపోయినా, కేవలం ఇటీవలి ఫోటో, సంతకం సమర్పించడం ద్వారా, మీరు 'పొదుపు ఖాతా', 'చిన్న ఖాతాలు' తెరవచ్చు. వీటిద్వారా మీరు

  ఒక ఆర్థిక సంవత్సరంలో ₹ 50, 000 వరకు నిల్వ, ₹10, 000 వరకు విత్డ్రావల్, ₹1 లక్ష వరకు


  మొత్తం జమ, మొదలైన సౌకర్యాలు పొందవచ్చు.








<u>సందేశం 2</u>




## బజటింగ్ & పొదుపు యొక్క ప్రాధాన్యత మరియు రుణం – బాధ్యత

- **బజెటింగ్ మరియు పొదుపు:** బజట్ అనగా భవిష్యత్తులో మన ఖర్చు/పొదుపు చేయడానికి మార్గదర్శకంగా మన ఆదాయ వ్యయాల గురించిన ప్రణాళిక. ప్రతీవారు వారి ఆదాయ వ్యయాల గురించి ఒక బజెట్ వేసుకోవడం, దాన్ని ఖచ్చితంగా అమలు చేయడం అవసరం. ప్రతి నెలా బజెట్ వేసుకొని దానికి కట్టుబడి ఉండటం మంచిది. ఖర్చు పోగా మిగిలింది మన పొదుపు. ఈ మిగిలిన సొమ్ము అనుకోని దుర్ఘటనలను ఎదురుకోవడానికి (ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఉద్యోగం పోవటం వంటివి) లేక జీవితంలో వచ్చే ముఖ్య కార్యాల కోసం (పెళ్ళి, పిల్లల చదువు, విహార యాత్రలు, ఇల్లు/వాహనం కొనడం వంటివి) దాచి, పెట్టుబడి చేయాలి. పొదుపు చేసిన సొమ్ము మనం సంపాదించలేని తరుణంలోకూడా (ఉదా: పదవీ విరమణ) మనకు అక్కరవస్తుంది.

- **పొదుపు ప్రాముఖ్యత:** ఖర్చు చేసే ముందే కొంత సొమ్ము దాచాలి. మొదటగా, మీ సొమ్ము సురక్షితమైన సంస్థల్లో, ఉత్పత్తులలో పెట్టుబడి చేయాలి. మీ కష్టార్జితం ప్రమాదకరమైన సంస్థలు/ఉత్పత్తులు, అనియంత్రిత సంస్థలలో పెట్టుబడి చేస్తే, మీమొత్తం సొమ్ముకు మోసం రావచ్చు. అందువల్ల, మీ సొమ్ము సురక్షితమైన సంస్థలు/ఉత్పత్తులలో చేయడం అవసరం. రెండో విషయం, పొదుపు చేయడంలో ఉద్దేశం భవిష్యత్తులో మనంఊహించిన / ఊహించలేని అవసరాలను ఎదురుకోవడానికి పనికివస్తుందని. అందుకని, మనం కోరినప్పుడు సొమ్ము తీసుకొనే వెసులుబాటు ఉన్న సంస్థల్లో/ ఉత్పత్తులలోనే మదుపు చెయ్యాలి. మూడో విషయానికి వస్తే, మనం పొదుపు చేసిన సొమ్ముమీద, ద్రవ్యోల్బణం నుండి రక్షణ కోసం, కొంత ఆర్జన ఉండితీరాలి.



- **రుణం తీసుకోవడం:** మన సంపదని పెంచే ఆస్తులలో పెట్టుబడికోసం మాత్రమే రుణం తీసుకోవాలి గానీ మన రోజువారీ అవసరాలకోసం కాదు. (ఉదా: గృహ రుణాలు, పిల్లల పై చదువు)

- **బ్యాంకా లేక అప్పులవాళ్ళా:** ఎట్టి పరిస్థితిలోనూ బ్యాంకుల నుండి రుణంతీసుకోవడమే శ్రేయస్కరం. ఎందుకంటే, ఇవి రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉంటాయి. అందువల్ల, అప్పులవాళ్ళ వలె అతిగా వసూలు చేయకుండా పారదర్శకతతో వ్యవహరిస్తారు. పైగా, బ్యాంకుల పనితీరుపై ఫిర్యాదుల పరిష్కారానికి చక్కని వ్యవస్థాపరమైన విధానం ఉంది.



<u>సందేశం 3</u>

## మీ డిపాజిట్లు, డిపాజిట్ ఖాతాల గురించి మరింత తెలుసుకోండి.



- మీ సొమ్ముని పొదుపు ఖాతాలో వదిలెయ్యకండి. వీటిలో ఆర్జన అంతగా ఉండదు. మీదగ్గర ఎక్కువ మొత్తంఉన్నప్పుడు నిర్ణీత కాల డిపాజిట్లలోగాని (Fixed Deposits), రికరింగ్ డిపాజిట్లలోగాని (Recurring Deposits) మదుపు చెయ్యండి
- మీ బ్యాంక్ ఖాతాలలో సొమ్ముకి, సేఫ్కస్టడీలో జమ చేసిన వస్తువులకీ, ఒక నమ్మకమైన వ్యక్తిని నామినేట్ చెయ్యండి. ఇది మీ దగ్గరవారికి శ్రేయస్కరం. ఖాతా తెరిచే సమయంలోనే నామినేషన్ఫారంకూడా నింపండి. నామినీ కలిగి ఉండడం వల్ల మిగిలిన కుటుంబ సభ్యులకి కష్టం లేకుండా, శీఘ్రంగా చెల్లింపు చెయ్యడం వీలవుతుంది. 'ఇద్దరూగానీ/జీవించిన వారుగానీ (either or survivor) 'మొదటివారుగాని/జీవించినవారు గానీ' (former or survivor) 'ఉమ్మడి ఖాతా' (joint account) వంటి ఆదేశాలు ముఖ్యమైనవి. ఆలోచించి మరీ ఇవ్వండి.
- మీ ఫిక్స్డ్ డిపాజిట్లు, టర్మ్డిపాజిట్లూ నిర్ణీత గడువుకు ముందుగానే తిరిగితీసుకోవాలంటే, మీరు డిపాజిట్ చేసే సమయం లోనే ఈసదుపాయం ఎంపిక చేసుకుని ఉండాలి.





- పింఛనుదార్లు, వారుకి ఇప్పుడు ఉన్న పొదుపు ఖాతాలు పెన్షన్ పొందేటందుకు వినియోగించుకోవచ్చు. మీ భాగస్వామితోబాటు ఉమ్మడి ఖాతా కలిగి ఉండి నామినేషన్లేక 'either or survivor' / 'former or survivor' ఆదేశాలు ఎంచుకోమని సలహా. అవసరమైతే మీ పెన్షన్ఖాతా వేరే బ్యాంకుకు/శాఖకు మార్చుకోవచ్చు.
- ప్రతి సం వత్సరం నవంబర్ నెలలో, మీ 'లైఫ్ సర్టిఫికేట్' బ్యాంకుకు సమర్పించడం మర్చిపోకండి. ఇప్పుడు కాగిత రూపంలోనేగాక, ఆధార్ కార్డ్ నంబర్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ ఆధారంగా, 'జీవన్ప్రమాణ్' డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ కూడా సమర్పించవచ్చు. www.jeevanprmaan.gov.in ద్వారా మీ మొబైల్ ఫోన్ఉపయోగించి, లైఫ్సర్టిఫికేట్ మీ బ్యాంక్కు పంపవచ్చు.



# సందేశం 4

## రుణాలు సకాలంలో చెల్లించడంద్వారా మంచి క్రెడిట్ స్కోర్ (credit score) పొందండి




- అవసరమైన మేరకే రుణాలు తీసుకొని తిరిగి చెల్లించే తాహతు ఉందా లేదా చూసుకోండి.
- చెల్లింపు వాయిదాలు మరిచిపోకుండా జాగ్రత్త పడండి.
- మళ్ళీ రుణం మంజూరు చెయ్యడానికి, బ్యాంకులు మీ క్రెడిట్ స్కోర్మరియు పరపతి చరిత్ర చూస్తారు.
- వాయిదాలు చెల్లించడం/ రుణం తిరిగి చెల్లించడంలో జాప్యం క్రెడిట్ స్కోర్ని, చరిత్రని వ్యతిరేకంగా ప్రభావితం చేస్తుంది. ఇందులో జాప్యం ఉంటే మీ బ్యాంకుకు తెలియచెయ్యండి.
- రుణాలు ముందే తిరిగి చెల్లిస్తే, పరపతి చరిత్ర శ్రేష్ఠంగా ఉండి, వ్యక్తిగత, వ్యాపార అవసరాలకు భవిష్యత్తులో మరిన్ని రుణాలు పొందడానికి తోడ్పడుతుంది.
- మీ ఋణాల తిరిగి చెల్లింపు మరియు ఇతర అంశాల ఆధారంగా మీకు క్రెడిట్ స్కోర్ ఈయబడుతుంది. ఈ స్కోరు బాగున్నకొద్దీ మీ పరపతి పెరిగి, రుణాలకు అర్హులుగా బాధ్యతగల రుణ గ్రహీతగా పరిగణించబడతారు.







## సందేశం 5

# డిమాండ్ డ్రాఫ్టులకు, చెక్కులకు స్వస్థి చెప్పి నగదు పొందడానికి, బదిలీచెయ్యడానికి


# ఎలక్ట్రానిక్ విధానం వినియోగించండి.

- **NEFT** దేశంలో ఎవరికయినా కొన్ని గంటల్లోనే నగదు బదిలీ చేయవచ్చు. NEFT ఉదయం 8: 00 నుండి సాయంత్రం 7: 00 వరకు పనిచేస్తుంది



- **RTGS (Real Time Gross Settlement)** ₹2 లక్షలు అంతకు పైబడి సొమ్ము వెంటనే బదిలీ చెయ్యాలనుకొంటే,

  RTGS సౌకర్యం ఉపయోగించుకోవచ్చు. ఈ సదుపాయం, వారంలో ప్రతి రోజు, పనిచేసే శనివారాల్లో , ఉదయం 8: 00 నుండి సయంత్రం 04: 30 వరకు అందుబాటులో ఉంటుంది.



- **IMPS (Immediate Payment Service)** నగదు తక్షణ బదిలీకై ఈ సదుపాయం వినియోగించుకోవచ్చు. ప్రతి రోజు, బ్యాంకు సెలవు దినాలు, ఆదివారాలతో సహా, ఈ సదుపాయం 24X7 అందుబాటులో ఉంటుంది.

- **UPI (Unified Payment Interface)**

  ఈ పద్ధతి, లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ నంబరు, IFSC, ATM/డెబిట్ కార్డ్ మొదలైన వివరాలు తెలపకుండానే, వర్చువల్ పేమెంట్ద్వారా, నగదు శీఘ్రంగా, సులువుగా పంపించడానికి, పొందడానికి అనువైన మార్గం.

  ప్రతి రోజు, బ్యాంకు సెలవు దినాలు, ఆదివారాలతో సహా 24X7 నగదు బదిలీ చేయవచ్చు.

  UPI ద్వారా చెల్లింపు అంగీకరించే వర్తకులకు కూడా ఈ విధానం ద్వారా సొమ్ము చెల్లించవచ్చు.




దీన్ని వినియోగించుకోవడానికి UPI అప్లికేషన్ను సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి.

## సందేశం 6

# బ్యాంకింగ్ మీ ఇంటిముందు లేక దగ్గరలో

- మీ బ్యాంకింగ్ అవసరాలకు మీరు బ్యాంక్ శాఖకు వెళ్ళనక్కరలేదు. బ్యాంకింగ్ కరస్పాండెంట్ (BC) బ్యాంక్ నియమించిన ప్రతినిధి. మీ ప్రాంతంలోని B C ల వివరాలకోసం మీదగ్గరలోనున్న బ్యాంక్ శాఖను సంప్రదించండి. దీనికై మీరు PMJDY వెబ్సైట్ http://pmjdy.gov.in/g-i-s.aspx కూడా దర్శించవచ్చు.
- వ్యక్తులను, NGOs , స్వయంసేవక సంఘాలు, ప్రజా సంస్థలు, పోస్ట్ ఆఫీసులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, సూక్ష్మ రుణ సంస్థలు, డిపాజిట్లు స్వీకరించని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలతో సహా ఇతర కంపెనీలు, చెల్లింపు బ్యాంకులు మొదలైన వారిని వ్యాపార ప్రతినిధులుగా (Business Correspondents, BCs), బ్యాంకులు, నియమించవచ్చు.
- BC మిమ్మల్ని, ల్యాప్టాప్ లేదా మరొక చేతి పరికరం ద్వారా మీ బ్యాంకుతో కలుపుతారు
- మీకేదైన సందేహంవస్తే BC పేరు వివరాలు, బ్యాంక్ నుండి రూఢి చేసుకోండి.
- BC సహాయంతో మీరు బ్యాంక్ ఖాతా తెరవచ్చు, సొమ్ము జమచేయవచ్చు/ తీసుకోవచ్చు, రుణానికై దరఖాస్తు చేయవచ్చు, సూక్ష్మ రుణాలు తీసుకోవచ్చు మరియు మీ ఖాతా నుండి డబ్బు బదిలీ చేయవచ్చు లేదా ఖాతా ద్వారా సొమ్ము పొందవచ్చు.
- B C యొక్క సేవలు తృప్తికరంగా లేనట్లయితే, బ్యాంకుకు ఫిర్యాదు చెయ్యవచ్చు.






# సందేశం 7

## బ్యాంకుకు, బ్యాంకింగ్ ఆంబుడ్స్మన్కు ఫిర్యాదులు చేయడం ఎలాగో తెలుసుకోండి

➢ మీ ఫిర్యాదు ఫిర్యాదుల పుస్తకంలో నమోదు చేయండి. అది అందుబాటులో లేనట్లయితే, కావాలని అడగండి లేదా ఆన్లైన్లో ఫిర్యాదు చెయ్యండి.




➢ బ్యాంకులో పేర్లు ప్రదర్శించని పక్షం లో, ఫిర్యాదుల పరిష్కారం కోసం ఎవరిని సంప్రదించాలో అడిగి తెలుసుకోండి. ఫిర్యాదుల పరిష్కారానికి, బ్యాంకులో ఒక నోడల్ అధికారి ఉంటారు.




➢ మీ ఫిర్యాదులని బ్యాంకులు ఒక నిర్ణీత సమయంలో పరిష్కరించవలసి ఉంటుంది. లేని పక్షంలో బ్యాంక్ అందుకు కారణాలు తెలపాలి.

➢ మీ ఫిర్యాదుకు నెల రోజులలో జవాబు లభించకపోతే, బ్యాంకింగ్ ఆంబుడ్స్మన్ని సంప్రదించండి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ నెలకొల్పిన ఆంబుడ్స్మన్ వ్యవస్థ, మీ ఫిర్యాదుని, శీఘ్రతరంగా, ఉచితంగా పరిష్కరిస్తుంది.




➢ బ్యాంకింగ్ ఆంబుడ్స్మెన్, రిజర్వ్ బ్యాంక్చే 15 ప్రదేశాల్లో నియమించబడ్డ అధికారులు. వీరు వివిధ బ్యాంకింగ్ సేవల్లో లోపాలను గురించి విచారిస్తారు.

ఫిర్యాదు తెల్లకాగితంపై లేక ఆన్లైన్ద్వారా, ఇ మైల్ ద్వారా పంపవచ్చు. వెబ్సైట్ http://bankingombudsman.rbi.org.in లో ఫిర్యాదు చేయవచ్చు.






## సందేశం 8


## ఊరికే ఏదీ లభించదు – మోసపోకండి

- మీకు డబ్బు ఇస్తామని RBI/RBI గవర్నర్ /ఇతర బ్యాంకులు/మీ బ్యాంక్ పేర్లతో వచ్చే ఇ మైల్స్, SMS లు, ఫోన్కాల్స్ వల్ల మోసపోకండి.

- మీకు లాటరీ వచ్చిందని, దేశ/విదేశాలనుండి సొమ్ము చవకగా పొందవచ్చని రిజర్వ్ బ్యాంక్, ఇతర బ్యాంక్, ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చిన దొంగ ఇ మైలుల్కు బలి అవకండి.

- అతిగా సొమ్ము వస్తుందని ఆశించి, డిపాజిట్, కమిషన్, బదిలీ రుసుము రూపంలో సొమ్ము ఎంతమాత్రము చెల్లించవద్దు.

- భారతీయ రిజర్వ్ బ్యాంక్, వ్యక్తిగతస్థాయిలో పొదుపు ఖాతాలు/ కరెంట్ ఖాతాలు/నిర్ణీత కాల డిపాజిట్లు తెరవడం, క్రెడిట్, డెబిట్ కార్డులు జారీ చెయ్యడం, ఏ ఇతర లావాదేవీలు జరపదు.




- భారతీయ రిజర్వ్ బ్యాంక్ గాని ఇతర బ్యాంకులుగాని, మీ ఖాతా/క్రెడిట్/డెబిట్ కార్డ్ల వివరాలు, ఇ మైల్, SMS/లేదా ఫోన్ద్వారా ఎన్నడూ కోరవు. ఈ వివరాలు ఎప్పుడూ ఎవరికీ తెలియపరచరాదు.

- మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూజర్ ID, పాస్వర్డ్, క్రెడిట్/ డెబిట్ కార్డ్ నంబర్లు, CVV, ATM PIN లేక OTP ఎవరికీ తెలియపరచరాదు.


మీకు లాటరీ వచ్చిందనీ, దేశ/విదేశాలనుండి చవకగా డబ్బు పొందవచ్చనీ మోసపూరిత ప్రతిపాదనలు అందినట్లయితే, స్థానిక పోలీసులకు గాని, సైబర్ నేరాల అధికారులకుగాని తెలియపరచండి.




# సందేశం 9

## కష్ట నష్టాలు లేకుండా ATM ఉపయోగించడానికి ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోండి

- ATM ద్వారా మీరు డబ్బు తీసుకోవడం, సొమ్ము బదిలీ చేయడం, ఖాతాలో నిలువ తెలిసికోవడం, మొబైల్ బ్యాంకింగ్ కొరకై నమోదు చేసుకోవడం, బిల్స్ చెల్లించడం, ఆధార్ కార్డ్ నంబరు బ్యాంక్ ఖాతాకు జోడించడం వంటి ఎన్నో లావాదేవీలు చేయవచ్చు.




- మీ ATM కార్డ్ వివరాలు, PIN ఎవరికీ తెలియనీయవద్దు. మీ కార్డ్ ఎప్పుడూ ATM లో మరువవద్దు.
- మీ PIN నొక్కేటప్పుడు, కార్డ్ స్వైప్ చేసేటప్పుడు కెమేరాలు ఇతర పరికరాలు ATM కు జోడించి లేవని నిర్ధారించుకోవలెను. వీలైనంతవరకు, IN నొక్కేటప్పుడు కీప్యాడ్ను మరో చేత్తో మూసి ఉంచడం మంచిది. PIN నొక్కేటప్పుడు ఎవరినీ చూడనీయవద్దు.




- వచ్చిన నోట్లను లెక్కించి, తనిఖీ చేసుకోండి.
- ATM లావాదేవీలపై హెచ్చరికలు అందుకొనేందుకు, కార్డ్ జారీ చేసిన బ్యాంకులో, ఫోన్నంబరు నమోదు చేయవలెను.
- మీ కార్డ్ పోయినా, దొంగిలించబడ్డా, ఏ ఇతరవిధమైన అనుమానమున్నా, కార్డ్ నిలుపుదలకై బ్యాంకుని తక్షణం సంప్రదించండి.
- ATM కార్డుకు సంబంధించి మీకేమయినా ఫిర్యాదులుంటే, జారీ చేసిన బ్యాంకును సంప్రదించండి. బ్యాంక్ మీ ఫిర్యాదును 7 పని దినాల లోపు పరిష్కరించాలి. లేనిచో మీకు రోజుకు ` 100 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి (లావాదేవీ జరిగిన 30 రోజుల లోపు ఫిర్యాదు చేసి ఉన్నట్లయితే)
- మీ ATM కార్డ్ యొక్క PIN తరుచుగా మారుస్తూ ఉండడం మంచిది.
- ATM ఉపయోగించే ముందు అనుమానాస్పదమైన పరి స్థితులు గాని, వస్తువులుగాని ATM గదిలో లేవని జాగ్రత్తపడండి.



## సందేశం 10


# మీ కష్టార్జితాన్ని, నమోదు చేయబడ్డ సంస్థలలోనే పెట్టుబడి చేయండి

- మీ కష్టార్జితం సురక్షితంగా ఉండాలంటే, RBI, SEBI, IRDA, PFRDA లేక రాష్ట్ర ప్రభుత్వాలచే నమోదు చేయబడ్డ సంస్థలలోనే పెట్టుబడి/జమ చెయ్యండి.

- తక్కువ కాలం లో ఎక్కువ ప్రతిఫలాన్ని ఇస్తామని వాగ్దానం చేసే పథకాలకు ఆకర్షితులు కావద్దు.
ఆ పథకాలు దగా కావచ్చు. ప్రొమోటర్లు మీరు చెమటోడ్చి సంపాదించిన డబ్బు తీసుకొని మాయం కావచ్చు.

- వాణిజ్య బ్యాంకులకన్న అతి తక్కువ వడ్డీకి రుణాలిస్తామని వాగ్దానంచేసే సంస్థలు, ప్రోసెసింగ్ రుసుము తీసుకొని ఉడాయించవచ్చు.

- డిపాజిట్లు లేదా ఏపథకం క్రిందైనా సొమ్ము వసూలుచేసి తిరిగి చెల్లించని సంస్థల గురించి మీ వద్ద ఏదైనా సమాచారం/ఫిర్యాదుఉంటే www.sachet.rbi.org.in దర్శించండి.






## సందేశం 11

### అక్కర్లేనివి అంటగట్టడం - బ్యాంక్లో డిపాజిట్ చెయ్యడానికి వెళ్ళి మీకు అంతుపట్టని బీమా పాలసీతో తిరిగి రావడం


- మీరు బ్యాంకుకు ఫిక్సెడ్ డిపాజిట్ చేయడానికి వెడితే, వాళ్ళు మీకు బీమా పాలిసీ అమ్మబోవడం ఎప్పుడయినా జరిగిందా?

- మీకు అవసరమయితేనే బీమా పాలిసీ తీసుకోండి. బీమా పాలిసీ అక్కరలేకపోయినా తీసుకోమని, బ్యాంక్ బలవంత పెట్టకూడదని గుర్తుంచుకోండి.


- ఏ పత్రమయినా సంతకం చేసేముందు చదవడానికి కొంత సమయం వెచ్చించండి.

- బ్యాంక్ మీరు కోరని ఏదేని ఉత్పత్తిని అమ్మజూపితే, మీకు అది సరిఅయినది అని తృప్తి చెందేవరకు కొనవద్దు.

- ఏదయినా ఆర్థిక ఉత్పత్తి మీకు తప్పుగా అమ్మారు అనిపిస్తే, ఫిర్యాదు చేయడానికి సంకోచించవద్దు.







भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA